బంజారా సమాజానికి సద్గురువు సంత్ సేవాలాల్

- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఫిబ్రవరి 20: సంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను గురువారం పట్టణంలోని సేవాలాల్ భవన్‌లో వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా తండాల నుంచి గిరిజనులు హాజరు కాగా మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో నృత్యాలతో అలరించారు. అంతకుముందు కలెక్టర్ సంతోష్ పట్టణంలోని మాధవస్వామి గుడి నుంచి సేవాలాల్ భవన్ వరకు జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రతి గిరిజనులు చదువుకు ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ప్రభుత్వం విద్య, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, ఆర్డీవో భన్సిలాల్, గిరిజన సంఘం నాయకులు మాజీ జెడ్పీటీసీ హన్మంత్ నాయక్, శంకర్ నాయక్, గోవింద్ నాయక్, టీచర్ శంకర్ నాయక్, హరిలాల్, గోపి నాయక్ పాల్గొన్నారు.

గంజాయిసాగుపై ఉక్కుపాదం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 20 : జిల్లాలో గంజాయి, సారా రహిత జిల్లాగా మార్చేందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, నారాయణ రెడ్డిలతో కలిసి ఎక్సైజ్ అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాను గంజాయి, నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరినీ ఉపేక్షించవద్దని, నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలను, తనిఖీల్లో నమోదు చేసిన కేసుల వివరాలను కలెక్టర్, ఎస్పీలు మంత్రికి వివరించారు.

గోడను కూల్చడానికి వచ్చి వెళ్లిన అధికారులు

గ్రామంలో మొహరించిన పోలీసులు

లింగాల, ఫిబ్రవరి 20 : మండలంలోని అంబట్‌పల్లిలో సింగిల్‌విండో చైర్మన్ హన్మంతరెడ్డి ఇంటి ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో కొన్ని నెలల క్రితము కట్టిన గోడ నిర్మాణము వివాదస్పదంగా మారింది. సర్వేనంబరు 732లో 5.29ఎకరాల ప్రభుత్వ భూమిఉంది. భూమిలో నిర్మాణం జరిగినట్లు రెవెన్యూశాఖకు ఫిర్యాదు అందడంతో ఈ నెల 18న జిల్లా సర్వేయర్‌తో పాటు మండల సర్వేయర్ స్థలాన్ని సర్వే చేశారు.

నిర్మాణం కొంతమేరకు పొరంబోగు భూమిలో జరిగినట్లు గుర్తించి అక్కడ హద్దులను వేశారు. ఇదిఇలా ఉండగా రెవెన్యూ అధికారులు గురువారం గోడను కూల్చేయడానికి పోలీసు బలగాలతో చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సర్వే జరిగినప్పుడు తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుడా సర్వే నిర్వహించారని ఆకస్మాత్తుగా వచ్చి గోడను కూల్చివేయడం ఏంటని సింగిల్ విండో చైర్మన్ హన్మంతరెడ్డి అధికారులను ప్రశ్నించారు. తాను నిర్మించిన గోడ పొరంపోగు భూమిలో ఉన్నట్లు తేలితే నేనే స్వచ్ఛందంగా తొలగిస్తానని ముందుగా తనకు నోటీసులు ఇవ్వకుండా ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదన్నారు.

గోడను కూల్చేసే విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలాన్ని చేరుకొవడంతో పరిస్థితులు ఉద్రుతంగా మారాయి. ఈ విషయంపై తాసీల్దార్ పాండునాయక్‌ను వివరణ కోరగా ఇక్కడి సమాచారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలుపడంతో సమస్య తాత్కలికంగా సద్దుమణిగింది. సర్వేనెంబరులో ఇప్పటికే కొంతమంది అక్రమంగా డబ్బాలను ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ప్రైవేట్ వ్యక్తులు ఇండ్ల నిర్మాణాలు చేసుకున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కస్తుర్బా పాఠశాలను తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి20: కస్తుర్బా గురుకుల పాఠశాల విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని నడింపల్లి శివారులో ఉన్న కస్తుర్బా బాలికల పాఠశాలను ఆయన తనిఖీచేసి మాట్లాడారు.. గురుకులాల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను బోధించడంతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని ఎస్‌వో కుసుమాను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో చికెన్, గుడ్లు విద్యార్థినులకు తగ్గించాలని సూచించారు. అనంతరం వంటగదిలో విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూంలో నిల్వచేసిన సరుకులను పరిశీలించారు. అనంతరం ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీటితుంపర సేద్య పరికరాలు ఉచితంగా పంపిణీచేసిన నేపథ్యంలో నీటిని పొదుపు చేయాల్సిన అవశ్యకతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించగా ఆయన పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌వో కుసుమా, ఆర్డీటీ ప్రతినిధులు ఎడ్ల ఆంజనేయులు, రవీందర్ పాల్గొన్నారు.

భగీరథ నీటిలో తోక పురుగులు ప్రత్యక్ష్యం

వెల్దండ, ఫిబ్రవరి 20 : మండలంలోని కొట్ర గ్రామంలో ప్రభుత్వ నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. కోళ్ల ఫారం కాలనీలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీటిలో తోక పురుగులు రావడమే అందుకు నిదర్శనం. వివరాలోకెళ్తే.. కొట్ర గ్రామంలోని కోళ్ల ఫారం కాలనీలో గురువారం మిషన్ భగీరథ నీటి సరఫరాలో మహిళలు తోక పురుగులు కనిపించాయి. దీంతో మహిళ స్థానిక యువకులకు సమాచారం తెలిపారు. వాట్సాప్‌ద్వారా సోషల్‌మీడియాలో పోస్ట్ వైరల్ తీరా మారింది. ఈ విషయాన్ని మిషన్ భగీరథ ఏఈ సంతోష్‌కు వివరణ కోరగా.. అలా జరిగే చాయిస్ లేదని, ప్రతి రోజూ క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

పురుగులు వస్తే అన్ని గ్రామాల్లో రావాలని ఒక్క కాలనీకే రావడం అంటే అక్కడే ట్యాంకును శుభ్రం చేయక పోవడం వల్లే పురుగులు వచ్చి ఉండొచ్చన్నారు. కొట్ర కార్యదర్శిని వివరణ అడగగా కాలనీలో ఒకరి ఇంటి వద్ద కుండలో నీళ్లు నిల్వ ఉండడం వల్ల తోక పురుగులు వచ్చాయన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS32B-7726	EICHER 480 TRACTOR BSIIIA	2018

పై వాహనాలు తేది: 21-02-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కం. లిమిటెడ్
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. 9542518656

నేడు డయల్ యువర్ డీఎం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 20 : ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం సుభాషిణి గురువారం ఓ ప్రకటనలో కోరారు. మధ్యాహ్నం 12నుంచి 1.00 గంటల వరకు ఫిర్యాదులు చేయొచ్చన్నారు.

పార్టీలో మెప్పుకోసం విమర్శలను హర్షించరు

- రైతుల కష్టాలను అవమానిస్తున్నావా..?
- బ్యాంకులవద్ద చూస్తే కష్టాలు కనిపిస్తయి
- జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్‌కు కౌంటర్ ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 20 : పార్టీలో మెప్పు కోసం సమస్యలపై అవగాహనరాహిత్యంతో చేసే విమర్శలను ప్రజలు హర్షించరనే విషయాన్ని జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలా జీంగ్ గుర్తెరిగితే మంచిదని బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. ఆమనగల్లులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేసిన రైతు దీక్షపై బాలాజీసింగ్ చేసిన వాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తూ గురువారం కల్వకుర్తిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ ఆధ్యర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విమర్శలు చేసే ముందు.. ఎందుకు విమర్శలు చేస్తున్నామనే అంశంపై క్లారిటీ ఉండాలని, క్లారిటీ లేకుండా మాట్లాడితే ప్రజలు చీత్కరిస్తారన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక, పోసిన పాలకు బిల్లులు రాక, వడ్లకు బోనస్ పైసలు ఇవ్వక పోవడంతో రైతులు పడుతున్న కష్టాలను చూసి వారికి కాస్తంతా ఓదార్పు ఇచ్చేందుకు, రైతులకుఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుదీక్ష ఏర్పాటు చేశామని దీక్షకు ముఖ్యఅతిథిగా కేటీఆర్ హాజరయ్యారు. దీనిపై మాట్లాడాలి కాని..గతంలో అదైంది..ఇదైందంటూ గాలిమాటలు చెప్పడం ఏంటని బీఆర్ఎస్ నాయకులు బాలా జీంగ్‌ను ప్రశ్నించారు. నిజంగా నీకు రైతు దీక్షపై మాట్లాడాలనుకుంటే..జిల్లాలో, రాష్ట్రంలో ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతులకు రైతు భరోసా పడింది. పాలబిల్లులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి,సన్నాలకు ఇంకా ఎంతమందికి బోనస్ డబ్బులు ఇవ్వాలనే విషయమై అధికారులతో డాటా తీసుకుని మాట్లాడితే బాగుండేది. అదికాకుండా ప్రజలు, రైతులు హర్షించని విషయాలు మాట్లాడితే.. జనాల్లో చులకనైపో తావని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమకారుడిగా మీకు ప్రజల్లో అంతో ఇంతో గౌరవం ఉంది.. ఇలాంటి పని కిమాలిన, పసలేని విమర్శలతో ఉన్న పరువును పోగొట్టు కోవద్దని సాటి ఉద్యమకారుడిగా మీకు సూచిస్తున్నాని బాలా జీంగ్‌ఉద్దేశించి విజయ్‌గౌడ్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రైతులు పడుతున్న కష్టాలను క్షేత్రస్థాయిలో తిరిగి తెలుసుకో.. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలి గాని..రైతుల కోసం ఉద్దేశించి చేసిన రైతు దీక్షను చులకన చేసి మాట్లాడటం సబబు కాదని విజయ్‌గౌడ్ సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంజియాదవ్, గుండ్యానాయక్, యాదయ్య గౌడ్, శ్రీనూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

పేదల ఇండ్లుకూల్చడం దుర్మార్గ చర్య

మాట్లాడుతున్న వర్ధం పర్వతాలు

- ఈనెల 24న సీఎం ఇంటిని ముట్టడిస్తాం
- సీపీఎం జిల్లాకార్యదర్శి వర్ధం పర్వతాలు

చార కొండ, ఫిబ్రవరి 20 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండ-మర్రిపల్లి వరకు రెండు కిలో మీటర్ల మేరకు చేపట్టిన బైపాస్ రోడ్డులో పేదల ఇండ్లు కూల్చడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. బైపాస్ బాధితులు చేపట్టిన నిరాహారదీక్షలు 11వ రోజుకు చేరాయి. గురువారం దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు, సీపీఎం జిల్లా నేత మల్లయ్యలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ.. 29 మంది నిరుపేదలకు చెందిన ఇండ్లను కూల్చేసి పేదలకు రోడ్డుపాలు చేశారని, వారిని పట్టించుకునే నాథుడే లేరన్నారు. ప్రజాపాలన అంటూ ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం పేదలఇండ్లు కూల్చేడమేనా అని ప్రశ్నించారు. బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండానే ఇండ్లను కూల్చేసిన అధికారులు బాధితులు ఉండటానికి జాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కనికరించడం లేదన్నారు. ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయకుంటే ఈనెల 24న కొండా రెడ్డిపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని బాధితులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి బాధితులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ జిల్లానేతలు బాలస్వామి, శ్రీనివాసులు, వెంకటయ్య, బాధితులు అశోక్‌రెడ్డి, చిట్టెమ్మ, అలి మేరు, వెంకటమ్మ, బాల్‌నారిగౌడ్, సుమతమ్మ పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్

అమ్రాబాద్, ఫిబ్రవరి 20: విద్యా వ్యవస్థపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం పదర మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన విద్యాశాఖ మంత్రిని నియమించకుండా సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకోవడం సరికాదని, రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుంటుపడుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నాణ్యమైన భోజనం, గుడ్లు, పండ్లు అందించాలని వారంలో ఒకసారైనా చికెన్ వడ్డించాలని కోరారు. అదేవిధంగా విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చందు, సందీప్, శశి పాల్గొన్నారు.

ప్రయాగ్‌రాజ్‌లో తప్పిపోయిన నల్లమలవాసి

కృష్ణయ్యయాదవ్

అమ్రాబాద్, ఫిబ్రవరి 20: నల్లమల వాసి పదర మండలం నుంచి మహాకుంభమేళా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లిన పదర మండలానికి చెందిన దొడ్ల కృష్ణయ్య యాదవ్ తప్పిపోయినట్లు తోటి ప్రయాణికులు గురువారం తెలిపారు. ప్రయాగ్‌రాజ్ యాత్రలో భాగంగా ఈ నెల 16న అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్లబావి గ్రామానికి చెందిన ఆంజనేయులు నిర్వాహకులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను బుక్ చేసి కొంతమందిని ప్రయాగ్‌రాజ్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. అందులో భాగంగా బుధవారం ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం అటు నుంచి తిరిగి వాహనం వద్దకు అతడు చేరుకోక పోవడంతో నిర్వాహకులు తోటి ప్రయాణికులు 24గంటలుగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆచూకి లభించలేదని, అదేవిధంగా స్థానిక పోలీస్ శిబిరాల ద్వారా ప్రకటన చేపించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని తెలిపారు. అతడి కోసం ఇంకా అక్కడే వెతుకుతున్నట్లు వారు తెలిపారు.

హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 20 : జిల్లాలోని అచ్చంపేటలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిపై వ్యక్తిగతంగా దూషిస్తూ దుర్భాషలాడుతున్న అదేస్కూల్‌కు చెందిన హెచ్ఎం జీవన్‌కుమార్‌పై తగు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేత ప్రమోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించి ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ మహిళా ఉపాధ్యాయురాలిపై మానసికంగా వేధించడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉద్యమం లేవదీస్తామని సదరు హెచ్ఎం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు స్పందించి మహిళా ఉపాధ్యాయురాలిని వేధిస్తున్న హెచ్ఎం జీవన్‌కుమార్‌పై శాఖపర వైఫల్య చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

పోటీ పరీక్షలపై అవగాహన ఉండాలి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 20: ఇంటర్ దశనుంచి పోటీ పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతోపాటు స్కిల్ కూడా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ తిరుమలరావు అన్నారు. గురువారం మండలంలో పద్మావతి కళాశాల విద్యార్థులకు వార్షికోత్సవం సందర్భంగా పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

అందుబాటులో మినుముల విత్తనాలు

అమ్రాబాద్, ఫిబ్రవరి 20: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మినుము విత్తనాలు (ఎ టీజీ787) స్థానిక రైతు వేదికలో అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి మహేశ్‌రెడ్డి గురువారం తెలిపారు. మండలంలో ప్రతి రెవెన్యూ క్లస్టర్‌కు 18బస్తాల చొప్పున మొత్తం 52బస్తాలు మాత్రమే కేటాయించబడ్డాయని ఆయన తెలిపారు. అవసరం ఉన్న రైతులు విత్తనాలు పొందొచ్చని ఒక్కరికీ ఒక్కబస్తా మాత్రమే అందిస్తామని తెలిపారు. విత్తనం వేసిన తర్వాత రైతులు పొలంలో ఫొటోతీసి, పంట కోత తర్వాత దిగబడి నమోదు చేయాలన్నారు.

హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 20 : ప్రభుత్వం సివిల్‌సప్లయ్ గోదాంలలో పనిచేస్తున్న హమాలీలను నాల్గోతరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో సివిల్‌సప్లై ఉద్యోగుల జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు పాలనలోకి వచ్చి ఏడాది పైనా అవుతున్న ఇప్పటికీ ఒప్పందం ప్రకారం హమాలీ కూలీ రేట్లు పెంచలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల పొట్ట గొట్టిందన్నారు. ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అసంఘటిత రంగంలో పనిచేసే వారికి కేటాయించింది శూన్యమన్నారు. రాబోయే రోజుల్లో గోదాంలలో పని చేసే హమాలీలంతా ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించక పోతే ఉద్యమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పర్వతాలు, ఆంజనేయులు, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, పరుశరాములు, శ్రీనివాసులు, ఏపీ మల్లయ్య, హమాలీ సంఘం నాయకులు బాలయ్య, యాదయ్య, కృష్ణ, నరేశ్, పర్వతాలు, జంగయ్య, బీరయ్య, మల్లేశ్, శివ తదితరులు ఉన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు

- శనివారం నుంచి జిల్లా వ్యాప్తంగా స్పెషల్‌డ్రైవ్
- హెచ్చరించిన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 20 : మైనర్లు వాహనాలు నడిపితే ఆ బండి యజమానులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తారని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హెచ్చరించారు. డ్రంకెన్‌డ్రైవ్ చేసినా, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపినా సీజ్ చేస్తామని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం నుంచి ప్రత్యేకడ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా నెంబర్‌ప్లేట్ లేకుండా ఎక్కువ మొత్తంలో వాహనాలను నడిపిస్తున్నారని వాటన్నింటిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలైన మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని, అలాంటి కేసుల్లో తల్లిదండ్రులపై కేసులు నమోదుచేసి జైలుకు పంపిస్తామన్నారు. ప్రజలు ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానిపై కేసు చేయడంతోపాటు జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. డ్రంకెన్‌డ్రైవ్ చేసిన సమయంలో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు నాశనమవుతాయని గుర్తు చేశారు. వాహనంతో బయటకు వెళ్లే సమయంలో కుటుంబ బరువు, బాధ్యతలు మరొవద్దని ఎస్పీ సూచించారు.

శ్రీశైలంలో భక్తుల సందడి

- కృష్ణా నదీ పుణ్యస్నానాలు
- శివస్వాములకు స్పర్శదర్శనం

అర్చకులతో ఆలయ అధికారులు

శ్రీశైలం, ఫిబ్రవరి 20: మహా పుణ్య క్షేత్ర వైభవ శ్రీశైల క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తుండటంతో గురువారం క్షేత్ర పరిధిలో సందడి నెలకొంది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల యాత్రికులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో శ్రీగిరి పురవీధులు కికిటలాడాయి. భక్తులు తెల్లవారుజామునే స్నానాలు చేసుకుని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనాలకు బారులు తీరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేశామని కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఉత్సవాలు 11రోజులు ఆర్జిత సేవా టిక్కెట్లు పూర్తిగా రద్దు చేసి అందరికీ అలంకార దర్శనం కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా కాలినడక శివస్వాములకు భక్తులకు మార్గమధ్యలో అన్నదానాలు మంచి నీటిని అందిస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలకు దేవస్థానం వారు వసతులు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్షేత్ర పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులుచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం నుంచి రాత్రి వరకు భ్రామరీ నిత్యకళా వేదికతోపాటు, ఆలయ పుష్కరిణి, శివదీక్షా శిబిరం వద్ద ప్రదర్శనలు ఇస్తున్నారు.

బాధ్యతాయుంగా విధులు నిర్వహించాలి

శ్రీశైల మహా క్షేత్రంలో కొనసాగుతన్న మహా శివరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతయుంగా విధులు నిర్వహించాలని, అదే విధంగా భక్తులకు సేవలందించడంలో నిర్లక్ష్యం తగదని ఏపీ దేవాదాయశాఖ కార్యదర్శి వాడరేవు వినయ్ చందు సూచించారు. గురువారం క్యూలైన్‌లను పరిశీలించిన ఆయన సర్వదర్శనం, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్యూలైన్‌తో నిర్వహణ పూర్తి ప్రణాళిక బద్దంగా నిరంతరం ఉన్నతాధికారుల పర్యావేక్షణలోఉండాలని, భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశీలనలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర ఆజాద్, ఈవో శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థుల స్వపరిపాలన

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 20 : మండలంలోని తాండ్ర ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రజిత, ప్రసన్న, తిరుపతమ్మ, భోజరాజు పాల్గొన్నారు.

తాండ్ర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోడుపర్తి పాఠశాలలో ..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 20 : మండలంలోని కోడుపర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం రాత్రి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ శెట్టి, హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, ప